క్లుప్తంగా

ఓపెన్ డిగ్రీ పరీక్ష ఫీజు చెల్లించాలి

మహబూబాబాద్ అర్బన్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ బీఏ, బీకాం, బీఎస్సీల ద్వితీయ సంవత్సరంలో మూడో సెమిస్టర్, తృతీయ సంవత్సరం ఐదు సెమిస్టర్ల పరీక్ష ఫీజు చెల్లించాలని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజు, అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అధ్యాపకుడు మల్లేశం శుక్రవారం తెలిపారు. జనవరి 17 వరకు ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చన్నారు. పూర్తి వివరాలకు 7382929705 ఫోన్ నంబర్ సంప్రదించాలన్నారు.

'ఐదు'లో ప్రవేశాలకు దరఖాస్తులు


ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి

పెద్దవంగర: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వ గురుకులాలు ఎంతగానో దోహదపడుతున్నాయని ప్రిన్సిపాల్ సంకెపల్లి రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ గురుకుల విద్యాలయాల్లో 2024–25 విద్యా సంవత్సరంలో ఐదో తరగతి ప్రవేశానికి ఈనెల 18న గురుకుల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానించిందని తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 6వ రకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. నాల్గో తరగతి చదువుకున్న విద్యార్థులు బోనఫైడ్, ఆధార్ కార్డు, పాస్‌ఫొటోతో పాటు రూ.100 ఆన్‌లైన్ రుసుముతో మీసేవ, ఇంటర్ నెట్ కేంద్రాల్లో సంబంధిత వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ చేసుకోవాలని వివరించారు. ఫోన్ నంబర్‌తో ఒక దరఖాస్తు మాత్రమే చేసుకోవాలన్నారు.

చిన్నారి అర్చనకు బంగారు నంది పురస్కారం



కురవి: మండల కేంద్రానికి చెందిన చిన్నారి ముంజాల అర్చనకు నాట్యంలో అద్భుతమైన ప్రతిభ కనబర్చింది. హైదరాబాద్‌లోని చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సినీగాన లహరి, జాతీయ సాహితి కళాసేవా ప్రతిభా పురస్కారంలో భాగంగా బంగారు నంది పురస్కారాన్ని గురువారం రాత్రి అందజేశారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



కేసముద్రం: మండలంలోని వెంకటగిరి గ్రామంలో శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షుడు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు, రంగమ్మ దంపతులు, మర్రి నారాయణరావు, కమిటీ కార్యదర్శి లింగాల శ్రీనివాస్‌రెడ్డి, వద్దిరాజు దేవేందర్, కేసముద్రం మార్కెట్ డైరెక్టర్ జాటోత్ హరీశ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు. కాగా ఆలయ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పల్లెర్ల కేశవరావు ఇవ్వగా, ఆలయ నిర్మాణానికి ఎన్ఆర్ఐ పల్లెర్ల రమేష్ రూ.10లక్షలు విరాళంగా ప్రకటించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

కుంకుమార్చనలు



గార్ల: ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకొని గార్ల లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో శుక్రవారం గోదాదేవికి కుంకుమ పూజ కార్యక్రమాన్ని మహిళలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పుల్లఖండం కవిత, వేమిశెట్టి కవిత, పబ్బిశెట్టి తరంగిణి, అత్తులూరి రమాదేవి, ఊరుకొండ కళ్యాణి, మంగతాయారు, కనకలక్ష్మి పాల్గొన్నారు.

అదనపు ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

గార్ల: మండలంలో జనాభా దామాషా ప్రకారం అదనపు ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సీపీఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు పోతుల నర్సింహరావు, మాగం లోకేష్, పిచ్చయ్య, కృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'గ్యారంటీ'లతో ఇంటింటా సౌభాగ్యం

- కొనసాగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ


మహబూబాబాద్: దరఖాస్తును పరిశీలిస్తున్న చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి


మహబూబాబాద్ అర్బన్: దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు


దోర్నకల్: మన్నెగూడెంలో పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ డేవిడ్


తొర్రూరు రూరల్: కొమ్మనపల్లి తండాలో దరఖాస్తులు స్వీకరిస్తున్న వైస్ ఎంపీపీ, ఎంపీడీఓ


మహబూబాబాద్ రూరల్: మాట్లాడుతున్న రామరాజు భిక్షపతి


మరిపెడ రూరల్: లచ్చతండాలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ అరుణ

మహబూబాబాద్ రూరల్: ఆరు గ్యారంటీలు ఇంటింటా సౌభాగ్యమని శనిగపురం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రామరాజు భిక్షపతి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సదస్సు తొమ్మిదో వార్డు బీసీ కాలనీలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రామరాజు, అజారుద్దీన్, సురేష్ పాల్గొన్నారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

మహబూబాబాద్: ప్రజాపాలన కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ కమిషనర్ డీఈ సీహెచ్ ఉపేందర్ కోరారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం వార్డు సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు. వ్యవసాయ శాఖ ఏఓ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. 19వ వార్డులో ప్రజాపాలనలో ఏర్పాటు చేసిన కౌంటర్లను చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి సందర్శించాడు.

కాంగ్రెస్‌తోనే న్యాయం

మహబూబాబాద్ అర్బన్: కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలందరికి న్యాయం జరుగుతుందని పార్టీ నాయకులు చిట్టోజు రవీంద్రాచారి అన్నారు. మానుకోట మున్సిపల్ పరిధిలోని జమాండ్లపల్లిలో ప్రజాపాలన కార్యక్రమంలో శుక్రవారం చిట్టోజు రవీంద్రచారి దరఖాస్తును అధికారులకు అందించారు. కార్యక్రమంలో 2, 3వ వార్డుల అధ్యక్షులు చిట్టోజు పాపాచారి, గాడిపల్లి రవి, చిట్టోజు సుదర్శన్, కార్తీక్, అశోక్, రమణ, నవీన్, అంబాల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నర్సింహులపేట: మండలంలోని లోక్యాతండా, అజ్మీరతండా గ్రామ పంచాయతీల్లో తహసీల్దార్ వివేక్, బానుతండా, నర్సింహాపురం బంజరలో ఎంపీడీఓ భారతీ దరఖాస్తులను స్వీకరించారు.

దోర్నకల్: దోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డుల్లో దరఖాస్తుల స్వీకరణ కొనసాగగా, మండలంలోని లింబ్యాతండా, రావిగూడెం, గుర్రాలకుంట, బొడ్రాయితండా గ్రామాల్లో ఎంపీడీఓ చలపతిరావు, తహసీల్దార్ నాగభవాని ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరించారు. అడిషనల్ కలెక్టర్ డేవిడ్ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు రూరల్: ప్రజాపాలన కార్యక్రమాన్ని అన్నివర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపీడీఓ సింగారపు కుమార్ కోరారు. మండలంలోని కొమ్మనపెల్లి తండాలో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. సర్పంచ్ రమేష్‌నాయక్, మండల అధ్యక్షుడు సంతోష్, నాయకులు పాల్గొన్నారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి: మండలంలోని రామానుజాపురం గ్రామంలో ఎంపీపీ ఒలాద్రి ఉమా దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించారు. ఆగపేట, వేములపల్లి, వాల్యా తండాలో దరఖాస్తులు స్వీకరించినట్లు డిప్యూటీ తహసీల్దార్ శ్రీలక్ష్మి, ఆర్ఐ నజీముద్దీన్, ఎంపీఓ అప్సర్‌పాషా తెలిపారు. కార్యాక్రమంలో సర్పంచ్‌లు ధర్మారపు నాగయ్య, సోమ్లానాయక్ పాల్గొన్నారు.

అభయహస్తం పేదలకు వరం..

మరిపెడ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన అభయ హస్తం నిరుపేదలకు వరమని ఎంపీపీ గుగులోతు అరుణ అన్నారు. మరిపెడ మండలం లచ్చతండాలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ఎంపీడీఓ ధన్‌సింగ్, సర్పంచ్ బిక్కు నాయక్, అధికారి వీరసింగ్ పాల్గొన్నారు. నేతావత్ తండాలో ఎంపీఓ పూర్ణచందర్‌రెడ్డి ప్రారంభించాడు.

కురవి: కురవి, సీరోలు మండలంలోని జుజ్జూర్ తండా, కాకులబోడు తండా, స్టేషన్‌గుండ్రాతిమడుగు, పోలంపల్లి తండా, బంగారుగూడెం, బంచరాయి తండా, ఉప్పరిగూడెం, గోప తండాలో ప్రజాపాలన కార్యక్రమాలు శుక్రవారం జరిగాయి. కార్యక్రమంలో ఎంపీడీఓ సరస్వతీ, తహసీల్దార్ సునీల్‌రెడ్డి, ఏఓ మంజుఖాన్ పాల్గొన్నారు.

706 దరఖాస్తులు

నెల్లికుదురు: మండలంలోని బోటిమీది తండా (182), సీతారాంపురం (203), రత్తిరాం తండా (221) హేమ్లా తండా (100) మొత్తం 4 గ్రామాల్లో 706 దరఖాస్తులు అందాయని తహసీల్దార్ రాజు, ఎంపీడీఓ శేశాద్రి తెలిపారు.

బయ్యారం: మండలంలోని నర్సాతండా, చర్లపల్లి, కస్తూరినగర్, కంబాలపల్లి పంచాయతీల్లో శుక్రవారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ఈ సభల్లో మండల ప్రత్యేకాధికారి రాజనరేందర్ తహసీల్దార్ ఇమ్మానుయల్, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, సర్పంచులు కృష్ణకుమారి, లక్ష్మణ్‌రావు, స్వరూప, రాజు పాల్గొన్నారు.

చిన్నగూడూరు: మండలంలోని మంగోళిగూడెం, మన్నెగూడెం గ్రామాల్లో మండల అధికారులు రెండవ రోజు గ్రామసభల్లో పేదప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ విజయ్ కుమార్, తహసీల్దార్ మహబూబ్ అలీ, ఎంపీడీఓ శ్యాంసుందర్, ఎస్సై సంతోష్ కుమార్, ఎంపీఓ యాకయ్య ఉన్నారు.

అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

పెద్దవంగర: గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మహేందర్, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని పడమటితండా, రాజ్‌మాన్‌సింగ్ తండా, మోత్యాతండా, పోచారం గ్రామాల్లో రెండో రోజు దరఖాస్తుల సేకరణ కొనసాగింది.

పేదల కోసం పనిచేస్తా..

కురవి: కమ్యూనిస్టులంటే ఎంతో గౌరవం ఉందని, పేదల కోసం పనిచేస్తానని డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం రాత్రి కురవి మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో సీపీఎం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాంచంద్రునాయక్‌ను సన్మానించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కోటయ్య, నాయకులు సుధాకర్, నాగయ్య, మల్లయ్య, సత్యం పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

మరిపెడ రూరల్/ మరిపెడ: మన తెలుగు భాష గొప్పతనాన్ని విశ్వవ్యాప్తం చేయాలని ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. ఆంధ్రసారస్వత్ పరిషత్, చైతన్య విద్యాసంస్థలు సంయుక్తంగా 2024 జనవరి 5,6,7 తేదీలలో నిర్వహిస్తున్న రెండో అంతర్జాతీయ తెలుగు మహాసభల వాల్‌పోస్టర్లను మరిపెడలో కవులు జహీరుద్దీన్, లక్ష్మీనారాయణలతో కలిసి ఎమ్మెల్యే శుక్రవారం ఆవిష్కరించారు.

1నుంచి ఎస్సారెస్పీ జలాల విడుదల

మహబూబాబాద్/దంతాలపల్లి/ నెల్లికుదురు/కేసముద్రం: నీటి లభ్యత తక్కువగా ఉన్నందున రైతులు సహకరించాలని, ఎస్సారెస్పీ కాల్వల చివరి భూములకు సాగునీరు అందించలేమని ఆ విషయంలో రైతులు అర్థం చేసుకుని సహకరించాలని ఇరిగేషన్ శాఖ మానుకోట డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీరు సమ్మిరెడ్డి, ఈఈ కోటగిరి నారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో రైతులను విజ్ఞప్తి చేశారు. ఎస్సారెస్పీ స్టేజ్–1 కాల్వల ద్వారా మానుకోట జిల్లా పరిధిలోని ఆయకట్టుకు (యాసంగి పంటలకు) వచ్చే నెల 1వ తేదీ నుంచి 2024 మార్చి 22 వరకు ఆరుతడి పంటల కోసం వారబంధి పద్ధతిలో నీటి విడుదల చేయడం జరుగుతుందన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

నర్సింహులపేట: ఆయిల్‌పామ్ సాగును రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉద్యానవన శాఖ అధికారి రాకేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో ఆయిల్‌పామ్ తోటలను పరిశీలించారు. కార్యక్రమంలో మండల అధికారి అనిల్, రైతులు భూపాల్‌రెడ్డి, , పాపారావు, దామోదర్‌రెడ్డి, వెంకటరమణ పాల్గొన్నారు.

అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెడతా..

- ఎమ్మెల్యే మురళీనాయక్


కేసముద్రం: తావుర్యాతండా జీపీలో దరఖాస్తు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

కేసముద్రం/నెల్లికుదురు/గూడూరు: ఊహించని విధంగా ప్రజలు ఓట్లేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించారని, అంతే కసితో నేను కూడా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి వారి నమ్మకాన్ని నిలబెడతానని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. శుక్రవారం కేసముద్రం మండలంలోని తావుర్యాతండాజీపీలో, ఇనుగుర్తి మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో 30వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తానని మాత్రమే ఊహించానని, కాని 50వేలకు పైగా ఓట్ల మెజార్టీతో తనను గెలిపిస్తారని ఊహించలేదన్నారు. కేసముద్రం మండలంలోని ధర్మారంతండాజీపీ, నర్సింహులగుడెంజీపీ, భవానిగడ్డతండాజీపీ, గాంధీనగర్‌జీపీ, తావుర్యాతండాజీపీ, భుక్యారాంతండాజీపీలో, ఇనుగుర్తి మండలంలోని లాలుతండాజీపీలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. నెల్లికుదురు మండలంలోని బోటిమీది తండాలో, గూడూరు మండలంలోని పొనుగోడులో సర్పంచ్ ముదురు భిక్షపతి అధ్యక్షతన జరిగిన ప్రజాపాలన గ్రామసభను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, ప్రజాపాలన నియోజకవర్గ ప్రత్యేక అధికారి సూర్యనారాయణ, కేసముద్రం పీఏసీఎస్ వైస్ చైర్మన్ అంబటి మహేందర్‌రెడ్డి, మండలాల ప్రత్యేక అధికారులు రామకృష్ణ, గంగాభవాని, తహసీల్దార్లు దామోదర్, సూర్యనారాయణ, ఎంపీడీఓ రవీంద్రరావు, సర్పంచులు మామిడి శోభన్, భుక్యా శ్రీనివాస్, ఏఓ వెంకన్న, ప్రజాపాలన అధికారిక బృందం పాల్గొన్నారు.

పోలీసుల తీరుపై సీపీఐ శ్రేణుల ఆందోళన

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సమీపంలో లారీ కింద పడి జిలుకర అశోక్ ఆత్మహత్య చేసుకుని మృతిచెందిన సంఘటనలో అటువైపుగా వెళ్లిన కారును గమనించి నూకల సుధీర్ రెడ్డి అనే వ్యక్తి తన కారుతో యాక్సిడెంట్ చేశాడని ఏఎస్సై శోభారాణి శుక్రవారం అతడి ఇంటికి వెళ్లి అడిగారు. ఆ సమయంలో సుధీర్ రెడ్డికి పోలీసులకు మధ్య వాగ్వివాదం జరిగింది. దీంతో సీపీఐ శ్రేణులు స్థానిక మూడు కోట్ల సెంటర్లో ఆందోళన చేపట్టారు. జిల్లా కార్యదర్శి విజయసారధి మాట్లాడుతూ.. నిజానిజాలు తెలుసుకోకుండా ఏఎస్సై శోభారాణి జులుం చేసిందని తెలిపారు. పోలీసులు సీసీ ఫుటేజీలను పరిశీలించకుండా నిరపరాధిపై అబాండాలు వేయడం తగదని, అందరూ చూస్తుండగా ఏఎస్సై చేయి చేసుకుందని, ఉన్నతాధికారులు ఆమెపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథి రెడ్డి, పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, కట్లోజు పాండురంగాచారి, వీరవెల్లి రవి, చింతకుంట్ల వెంకన్న పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ లబ్ధి

- ఎమ్మెల్యే రాంచంద్రునాయక్


దోర్నకల్: దరఖాస్తులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

దోర్నకల్/మరిపెడ: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల ద్వారా అర్హులైన పేదలందరికీ లబ్ధి కలుగుతుందని ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ తెలిపారు. శుక్రవారం మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే సీరోలు మండలం మన్నెగూడెంతో పాటు మండలంలోని రావిగూడెం, బొడ్రాయి తండా, ఉయ్యాలవాడ, డోర్నకల్‌లో ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నర్సింహాచారి, తహసీల్దార్ నాగభవాని, మున్సిపల్ చైర్మన్ మున్వర్ అలీ, సీఐ బి.ఉపేందర్‌రావు, నాయకులు బత్తుల శ్రీనివాస్‌యాదవ్, సుమేర్‌చంద్‌జైన్, మాదా శ్రీనివాస్, ఎల్లావుల హరికృష్ణ పాల్గొన్నారు.

కష్టపడి చదివితే బంగారు భవిష్యత్

దోర్నకల్: కష్టపడి చదివే ప్రతీ విద్యార్థి బంగారు భవిష్యత్ పొందుతారని ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ కోరారు. స్థానిక కస్తూర్బా పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమకూర్చిన దుప్పట్లు, నోటు పుస్తకాలు, పెన్నులను శుక్రవారం ఎమ్మెల్యే బాలికలకు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల బోధనా సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయురాలు మంజుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. కొద్ది రోజుల క్రితం దోర్నకల్ మాజీ సర్పంచ్ బాదావత్ భీమానాయక్ అనారోగ్యంతో మృతి చెందగా ఎమ్మెల్యే భీమానాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పించి సంతాపం తెలిపారు.

ప్రజాసేవలో భాగస్వాములు కావాలి


బెంచీలను అందిస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

తొర్రూరు రూరల్: ప్రజాసేవ కార్యక్రమాల్లో అన్నివర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని పాలకుర్తి ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మండలంలోని గుడిబండ తండాలోని ప్రభుత్వ పాఠశాలకు ఎన్ఆర్ఐ మౌనికరెడ్డి ఆధ్వర్యంలో డెస్క్ బెంచీలను ఉచితంగా పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, రాజేందర్‌రెడ్డి, హనుమాండ్ల తిరుపతిరెడ్డి, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తేనీటి విందుకు హాజరైన మాజీ మంత్రులు


హాజరైన హరీశ్‌రావు, దయాకర్‌రావు

మరిపెడ రూరల్: జిల్లాలోని కురవి మండలం పెద్ద తండాలోని మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ సోదరుడు కిషన్‌నాయక్ ఇటీవల మృతి చెందాడు. ఆయన దశదినకర్మకు శుక్రవారంమాజీ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, మానుకోట ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యేలు డీఎస్ రెడ్యానాయక్, బానోత్ శంకర్‌నాయక్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, వెంకట్రావ్ హాజరయ్యారు. తిరుగు ప్రయాణంలో మార్గమధ్యలోని మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం గ్రామంలోని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి ఇంటికి తేనీటి విందుకు వెళ్లారు. అక్కడ ప్రస్తుతం జరుగుతున్న రాజకీయాలపై కాసేపు చర్చించారు. అనంతరం అక్కడి నుంచి వారు బయలుదేరి వెళ్లిపోయారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కుడితి మహేందర్‌రెడ్డి, పానుగోతు రాంలాల్, మహిబూబ్‌పాషా, అజ్మీరా రెడ్డి, కృష్ణ, జాటోతు బాలాజీ, పటేల్ దుర్గయ్య, చారి తదితరులు పాల్గొన్నారు.

గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేయాలి


మాట్లాడుతున్న వీరయ్య

చిన్నగూడూరు: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీలను దరఖాస్తులకే పరిమితం కాకుండా పకడ్బందీగా అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆల్వాల వీరయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో సీపీఎం(ఐ) ఆధ్వర్యంలో కందుకూరు సుధాకర్ అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏకకాలంలో రుణమాఫీ చేసి, మళ్లీ కొత్త రుణాలు మంజూరు చేసి రైతుల్ని ఆదుకోవాలన్నారు. పార్లమెంట్‌లో బీజేపీ వ్యవహరించిన విధానం బాగోలేదని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యులను 146 మందిని సస్పెండ్ చేసి బిల్లులను పాస్ చేసుకోవడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు గునిగంటి మోహన్, కార్యదర్శులు బండి శ్రీనివాస్, భాను సర్వం, నాయకులు లింగన్న, వెంకన్న, రామేశ్వరం, వెంకటరమణ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మరిపెడ: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్‌టీయూ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపెల్లి రవి అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత సంవత్సర కాలంగా సబ్బులు, కొబ్బరినూనెలు కార్మికులకు ఇవ్వటం లేదన్నారు. ఆరు నెలలుగా పీఎఫ్ జమ కావడం లేదన్నారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్టీయూ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఎండీ షరీఫ్, వీరయ్య, హరిభిక్షం, నరసమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

అక్షింతల ఊరేగింపు

గార్ల: అయోధ్య నుంచి స్వామివారి అక్షింతలు శుక్రవారం గార్లకు చేరుకున్నాయి. ఈసందర్భంగా స్వామివారి అక్షింతల కలిశం చెంబును ఎత్తుకొని రామభక్తులు గార్ల పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు రమేష్‌బాబు, మనోజ్ అగర్వాల్, విశాల్‌జైన్, రాజుయాదవ్, శ్రీనివాస్‌గుప్తా, గౌరవ్ అగర్వాల్ పాల్గొన్నారు.

నేడు అక్షింతల ఊరేగింపు


దోర్నకల్: మండల కేంద్రంలో నేడు జరిగే ఆయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు, రాముడి చిత్రపటాల ఊరేగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర మండల కన్వీనర్ సునీల్ పాట్ని శుక్రవారం కోరారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం



కురవి: ప్రతీ ఉద్యోగికి బదిలీలు సహజమని కురవి జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఎండీ వాహిద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. బదిలీపై వెళ్లిన హెచ్ఎం జయసాగర్, గిరిజ, స్వప్న, దామోదర్, భిక్షపతి, స్వర్ణ, కిష్టులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అప్పారావు, శ్రీధర్, వెంకన్న, శ్యామలదేవి, విజయ్‌రాజ్, రాజు, మల్లికార్జున్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నల్లబెల్లం పట్టివేత



దోర్నకల్: స్థానిక జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద వాహన తనిఖీలో భాగంగా అక్రమంగా తరలిస్తున్న 20క్వింటాళ్ల నల్లబెల్లం పట్టుకున్నట్లు డోర్నకల్ సీఐ బి.ఉపేందర్ రావు తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. శుక్రవారం ఉదయం ఎస్సై సంతోష్‌రావు తమ సిబ్బందితో వాహన తనిఖీ నిర్వహిస్తుండగా అశోక్ లేలాండ్ వాహనంలో 20 క్వింటాళ్ల నల్లబెల్లం, క్వింటా పటికను పట్టుకున్నట్లు తెలిపారు. వాహనంతోపాటు కేసముద్రం మండలం దసనగిరి గ్రామానికి చెందిన వేం.అంజిత్ రెడ్డి, పసిక మహిపాల్ రెడ్డి, ఇదే మండలం లక్ష్మినగర్‌కు చెందిన నూకల హరీశ్, హైదరాబాద్ లాలాపేటకు చెందిన షేక్ నాగూర్ వలీను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపాడు.

బీజేపీలో చేరిక

గార్ల: బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీతంపేట ఎంపీటీసీ గుండెబోయిన నాగమణి శుక్రవారం హైదరాబాద్‌లో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సాల్ సమక్షంలో బీజేపీలో చేరారు.

పార్టీ బలోపేతానికి కృషి

నెహ్రూసెంటర్/కేసముద్రం: అమరజీవి ధర్మన్న ఆశయ సాధన కోసం సీపీఐ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. ధర్మన్న వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి, కౌన్సిలర్ నీరజధర్మన్న, ఎన్ఆర్ఐ రంజిత్‌రెడ్డి, నాయకులు పెరుగు కుమార్, పాండురంగాచారి, నవీన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.

హామీలను అమలు చేయాలి

నర్సింహులపేట: ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరన్న డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడారు.

కలర్స్ డే వేడుకలు


కలర్స్ డే వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

మహబూబాబాద్ అర్బన్: మానుకోట మున్సిపల్ పరిధిలోని జమాండ్లపల్లిలో విద్యాభారతి పాఠశాలలో కలర్స్ డే వేడుకలు విద్యార్థులు రెడ్ కలర్ డ్రెస్ కోడ్‌లతో వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విజిత ప్రభాకర్‌రావు, హెచ్ఎం నరోత్తంరెడ్డి, ఉపాధ్యాయులు సుష్మిత, ఉమ, కల్యాణి, మౌనిక, ప్రియాంక, లక్ష్మి పాల్గొన్నారు.